





# మరో సారి ఆదరించండి.. అండగా నిలుస్తా ఎంపీ నామ హామీ..

**కల్లూరు, పెనుబల్లి, కెరటం న్యూస్**

అధైర్యపడొద్దు.. నన్ను గెలిపించండి.. ఐదేళ్లు మీకు అండగా ఉంటానమి బీఆర్ ఎస్ ఎంపి అభ్యర్థి నామ నాగేశ్వరరావు అన్నారు. కల్లూరు లో బొప్పెన రామారావు ఇంటి వద్ద జరిగిన పార్టీ కల్లూరు మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో నామ నాగేశ్వరరావు మాట్లాడారు. పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ వాణి వినిపించే సత్తా బీఆర్ ఎస్ ఎంపీ లకు మాత్రమే ఉందని అన్నారు. ఈ ఎన్నికల్లో చేసిన పొరపాటును సరిదిద్దుకొని, తనను గెలిపించి, కేసీఆర్‌కు మద్దతుగా నిలవాలన్నారు. ప్రతి కార్యకర్త ఎక్కడివారు అక్కడ పని చేసి, ప్రజల్ని చైతన్య పర్చాలన్నారు.పోలింగ్ స్టేషన్ యూనిట్ గా తీసుకొని, పని చేసి, నామను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. కసితో ఉన్న ప్రజలకు మరింత చేరువై, నామ గెలుపే లక్ష్యంగా పని చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు పాలెపు రామారావు, జడ్పీటీసీ కట్టా అజయ్ కుమార్, చలపతిరావు, లక్ష్మణ్ రావు,చావా వెంకటే శ్వరరావు, మల్లేశ్వరరావు, వెంకటరెడ్డి, మేకల కృష్ణ, రామకృష్ణ, తదితరులుతో పాటు 31 గ్రామాల నుంచి పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

**కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి**

మళ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో పొరపాటు చేస్తే ప్రజలు మరింత ఇబ్బంది పడతారని, విజ్ఞత తో ఆలోచించి, తెలివైన నిర్ణయం తీసుకోవాలని బీఆర్ ఎస్ ఖమ్మం పార్లమెంటరీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు అన్నారు. నామ విజయాన్ని కాంక్షిస్తూ శుక్రవారం పెనుబల్లిలో కనగాల వెంకట్రావ్ అధ్యక్షతన జరిగిన కార్యకర్తల సమావేశంలో నామ మాట్లాడారు. ప్రతి ఒక్కరూ క్షేత్ర స్థాయిలో పనిచేసి, తనను గెలిపించి, కేసీఆర్ కు మద్దతుగా నిలవాలన్నారు. గతంలో ఈ మండలం నుంచి తనకు అధిక మెజార్టీని ఇచ్చారని, మళ్లీ ఇప్పుడు అంతకు మించి న మెజార్టీ ఇచ్చి, గెలిపించాలన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో కేసీఆర్ బ్రహ్మాండమైన పాలన అందించారని, రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ గా చేసిన ఘనత కేసీఆర్ ది అన్నారు. ఎన్టీఆర్ మాదిరిగానే కేసీఆర్ సామాజిక న్యాయం పాటించారని, మిగతా పార్టీల్లో ఈ పరిస్థితి లేదని, జిల్లాలో బీసీ కి రాజ్యసభ ఇచ్చిన ఘనత కూడా కేసీఆర్ ది అని పేర్కొన్నారు. ప్రజల్లో ఆలోచన మొదలైందని, ప్రజల్లోకి వెళ్లి సైనికుల్లా పని చేయాలన్నారు.మంచి మెజార్టీతో గెలిపిస్తే, ఐదేళ్లు కార్యకర్తలకు అండగా ఉంటానని నామ అన్నారు. పార్లమెంట్ లో తెలంగాణ వాణి వినిపించే సత్తా బీఆర్ ఎస్ ఎంపీలకు మాత్రమే ఉందని పేర్కొన్నారు. రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ నామను బ్రహ్మాండమైన మెజార్టీతో గెలిపించి, కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలని కోరారు. అలవికాని హామీలు ఇచ్చి, కాంగ్రెస్ ప్రజల్ని మోసం చేసిందని, ఇప్పుడిప్పుడే ప్రజలకు కాంగ్రెస్ మోసం తెలిసి వచ్చిందని, కసితో ఉన్నారని, నామ అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలవడం తథ్యమన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ కార్యాచరణ రూపొం దించుకొని ఎక్కడివారు అక్కడ క్షేత్ర స్థాయిలో పని చేసి, నామ నాగేశ్వరరావు మండలం నుంచి మంచి మెజార్టీ తీసుకువచ్చి, మార్గదర్శకులుగా నిలవాలని అన్నారు. జిల్లాలో నామ ఆధ్వర్యంలోనే జాతీయ రహదారుల నిర్మాణం జరిగిందని, జిల్లా గొంతుకై పార్లమెంట్ లో పెద్ద ఎత్తున గళం విప్పిన నాయకుడు నామ అన్నారు. విభజన సమస్యలు, గిరిజన యూనివర్సిటీని సాధించిన నాయకుడు అన్నారు. తెలంగాణ ప్రయోజనాలు కాపాడటమే కాకుండా తెలంగాణ బిల్లు పెట్టినప్పుడు మొట్టమొదటి ఓటు వేశారని గుర్తు చేశారు. అందరం కలిసి మెలిసి పనిచేస్తే మళ్లీ గత ఫలితాలే పునరావృతం కావడం తథ్యమని అన్నారు. మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ ప్రజల భ్రమలు ఇప్పుడిప్పుడే తొలగిపోతున్నాయని, బూత్ కేంద్రంగా ప్రజల్లోకి వెళ్లి నామ నాగేశ్వరరావు విజయానికి కృషి చేయాలని. అన్నారు. పార్టీని కాపాడుకునే సైనికులు కార్యకర్తలని, నిబద్ధతతో పనిచేసి, నామ విజయానికి కంకణ బద్ధులై శ్రమించాలన్నారు. మనకు సమర్ధవం తమైన ఉందని, ప్రజల్లోకి వెళ్లి, వారి హృదయాలను గెల్చుకునేలా పని చేయాలని అన్నారు. పార్లమెంట్ లో జిల్లా వాణి వినిపిం చాలంటే నామ గెలుపును అత్యధిక మెజార్టీతో గెలిపించు కోవాలన్నారు. ఇంకా ఈ సమావేశంలో ఎంపీపీ లక్కినేని ఆలేఖ్య, జడ్పీటీసీ మోహన్ రావు, లక్ష్మణరావు, పసుమర్తి వెంకటేశ్వరరావు, చలపతిరావు, లగడపాటి శ్రీనివాసరావు, గిరిజాపతి, వెంకటరెడ్డి, తాళ్లూరి జీవన్, చిత్తారు సింహాద్రి యాదవ్, వినీల్, వేముల నర్సింహారావు, సుధీర్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.